# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది: 05.06.2026** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. టీబీ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రభుత్వ యంత్రాంగంతో కలసి స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.
3. భారత ఆర్థిక వ్యవస్థ పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.
4. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు "థ్రెడ్ పోచంపల్లి" చేనేత వస్త్ర ప్రదర్శన హైదరాబాద్ లోని హైటెక్స్ లో ప్రారంభమైంది.

.......................................................

**రేవంత్ రెడ్డి**

పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే తన పర్యటన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ పర్యటనలో భాగంగా ఈ రోజు ఉద్దండాపూర్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ....

ఇప్పటికీ జిల్లాలో సుమారు 4 వేల ఎకరాల భూసేకరణ పెండింగ్ లో ఉందని అందరూ సహకరిస్తే రాబోయే రెండేళ్ళలో ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**బైట్ రేవంత్ రెడ్డి..........**

ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

.....పిటిసి, మహబూబ్ నగర్

**గవర్నర్**

టీబీ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ ట్యూబర్క్యులోసిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. టీబీ రహిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈరోజు లోక్‌భవన్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ సమీక్ష సమావేశంలో గవర్నర్ కార్యక్రమం అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

....డెస్క్

**కిషన్ రెడ్డి**

భారత ఆర్థిక వ్యవస్థపై కాంగ్రెస్ నేత  రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తప్పుపట్టారు. దేశం ఆర్థిక సునామీ దిశగా వెళ్తోందన్న రాహుల్ వాదనలు నిరాధారమని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ  ప్రకటన విడుదల చేసారు. ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని కనబరుస్తోందని, బలమైన ఫారెక్స్ నిల్వలు, రికార్డు స్థాయి FDI పెట్టుబడులు, నియంత్రణలో ఉన్న ద్రవ్యోల్బణమే దీనికి నిదర్శనమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

..... HYD -PTC

**థ్రెడ్ పోచంపల్లి**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు "థ్రెడ్ పోచంపల్లి" చేనేత వస్త్ర ప్రదర్శన హైదరాబాద్ లోని హైటెక్స్ లో ప్రారంభమైంది. చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ నెల 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది.

......డెస్క్

**గుత్తా**

జపాన్ దేశం , హీరోషిమా రాష్ట్రానికి చెందిన ప్రతినిధుల బృందం ఈరోజు తెలంగాణ శాసన మండలి, శాసన సభలను సందర్శించింది. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరంలో అన్ని దేశాలకు చెందిన ప్రజలు జీవిస్తున్నారని , తమ బిజినెస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

......డెస్క్

**తుమ్మల**

హైదరాబాద్ శివారులోని కోహెడలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రేపు సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రైతుల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పారు.

.......డెస్క్

**హరీష్ లెటర్**

తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతోందంటూ బీఆర్ఎస్ శాసన సభాపక్ష ఉపనేత హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కాళేశ్వరం, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో పంపులు, మోటార్లు దెబ్బతిన్నాయని, గతంలోనే తాము ఈ విషయం తెలియజేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని హరీష్ రావు ఆరోపించారు.

.......డెస్క్

**రేవంత్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను రెండు రోజులపాటు పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర వద్ద ఉన్న వట్టెం పంపు హౌస్ మూడో లిఫ్టును సందర్శించారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు.

.. PTC నాగర్‌కర్నూల్ జిల్లా

**పొన్నం ప్రభాకర్**

ప్రకృతిని కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని డీర్ పార్క్ లో జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ......

**పొన్నం ప్రభాకర్.............. బైట్**

అంతకుముందు సిద్దిపేట జిల్లాలోని అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో కూడా పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు.

.....పిటిసి, కరీంనగర్

**వాతావరణం**

రానున్న వారం రోజుల పాటు రాష్ట్రంలోని చాలా జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. అలాగే, ఈరోజు రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడినభారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

......పీఎన్

**ఆంక్షలు**

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న ఎస్సెస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలియజేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు, పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకూ జనం గుమిగూడ కూడదని, పేర్కొన్నారు.

......డెస్క్

**సింగరేణి – పర్యావరణం**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ అన్నారు..ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా, శ్రీరాంపూర్ ఏరియాలో మొక్కల నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ....

**సౌండ్ బైట్... శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్**

.....పీటీసీ మంచిర్యాల జిల్లా...

**రాజన్న సిరిసిల్ల - పర్యావరణం**

పర్యావరణ పరిరక్షణ ప్రతీ  ఒక్కరి బాధ్యతగా భావించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ పిలుపునిచ్చారు.

.....పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**నిర్మల్ - పర్యావరణం**

పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

.....పిటిసి నిర్మల్ జిల్లా

**పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

మంచిర్యాల జిల్లా, శంకరపూర్ గ్రామంలో కోటపెల్లి పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్  కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేసారు.

.......పీటీసీ మంచిర్యాల జిల్లా

**ఫిట్‌నెస్ సర్టిఫికెట్**

త్వరలో విద్యా సంవంత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాల బస్సులకు ఫిట్ నెస్  సర్టిఫికెట్ తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సూచించారు.

.....పి టి సి, రాజన్న సిరిసిల్ల

**బీఎస్ఎస్ఎల్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నత ప్రమాణాలతో బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను అందించేలా చర్యలు చేపట్టినట్లు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి. వెంకటేశం తెలిపారు.

......PTC, khammam